



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
ఆదివారం | 22 జూన్ 2025 | పేజీలు 8

# నిత్య జీవితంలో యోగా సాధన అవసరం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆత్మను, మనసును, శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగా అని ప్రతి ఒక్కరూ తమజీవితంలో యోగా భాగం చేసుకుని ఆరోగంగా ఉండాలని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఒంగోలు మినీ స్టేడియంలో జరిగిన 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగాచార్యులు ఏడుకొండలు ఆధ్వర్యంలో యోగా ఔత్సాహికులతో కలసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ యోగా గొప్పతనాన్ని ప్రయోజనాలను ప్రజలకు అందించాలన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆలోచనలకు రూపకల్పనే ప్రపంచమంతా 2014 జూన్ 21 నుంచి అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఆత్మను, మనసును, శరీరాన్ని ఏకం చేసే సాధనం యోగా అన్నారు. ఈ అపూర్వ యోగ విద్యను సామాన్యుల దరికి చేర్చడం ద్వారా ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని యోగాంధ్ర చేపట్టడం జరిగిందన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖ తీరంలో అద్భుతంగా నిర్వహించడం మనమంతా

మిగతా 3లో

**మినీ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం - జ్యోతిప్రజ్వలన చేసి యోగాంధ్ర ప్రారంభోత్సవం**

**యోగాసనాలు వేసిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే జనార్ధన్, కలెక్టర్ అన్సారియా**







## ప్రతి రైతు వద్ద కొనుగోలు చేసేలా పనిచేస్తాం

**బర్లీ కొనుగోళ్లు పరిశీలిస్తూ.. రైతులకు బాసటగా నిలుస్తూ...**

**కాకుమాను, బీకేపాలెం, పర్చూరు, చీరాలలో బర్లీ కేంద్రాల ప్రారంభం**

**కలెక్టర్‌తో కలిసి పర్చూరు, చీరాలలో పర్యటించిన ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, మేజర్‌న్యూస్: నల్లబర్లీ పొగాకు రైతుల కష్టాన్ని చూసి చలించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కష్టాలు తీర్చేందుకు విశ్రమించకుండా కొనుగోళ్లు పరిశీలిస్తూ నూతన కేంద్రాలు ఏర్పాటుకు కృషి చేస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. తనను ఆదరించి హ్యాట్రిక్ విజయం అందించిన ప్రజలకు, రైతాంగానికి ఏ కష్టం రానివ్వకుండా కొండంత అండగా నిలుస్తున్నారు. బర్లీ రైతులకు తన వంతు కర్తవ్యంగా ఆదుకోవాలని లక్ష్యంతో మహా సంకల్పానికి పూనుకున్నారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు పర్చూరు, చీరాల, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాలలో గోడౌన్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళితో కలిసి పర్చూరులోని పొగాకు

మిగతా 3లో

## ప్రకాశం రామయ్యకు కన్నీటి వీడ్కోలు

**విద్యారంగంలో ఆయన సేవలు చిరస్మరణీయం**

**నివాళులర్పించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**నివాళులర్పించిన చీరాల, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేలు మాలకొండయ్య, బిఎన్ విజయకుమార్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జబర్దస్త్ హైపర్ ఆది**

**అభిమానులు, ప్రముఖుల మధ్య పూర్తయిన అంత్యక్రియలు**



3 లో...









## ఒంటికి యోగా.. మంచిదేగా..

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: ఆరోగ్యానికి అద్భుతం యోగా అని శరీరానికి శక్తి, మనసుకు నిశ్శబ్దం, ఆత్మకు ఆనందం యోగా ద్వారానే సాధ్యం అని తెలియజేశారు మండల తెదేపా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానేట్ సాపాటి. బాపట్ల మండలం పిట్టలవానిపాలెం సంగుపాలెం ఎంపీపీ పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరీ యానెట్ సాపాటి పాల్గొని విద్యార్థులకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కుమారి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించి దాని ఆవశ్యకత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మార్చుకుందాం: విజయమ్మ




బాపట్ల, మేజర్‌న్యూస్: మంచి ఆలోచనలు ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి ఆవరణలో శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గా మార్చుకునేందుకు అడుగులు వేద్దాం అన్నారు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ. బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం డిఎంహెచ్ఓ అధ్యక్షతన నిర్వహించారు రాష్ట్రాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుతామంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ విజయమ్మ మాట్లాడుతూ మంచి ఆలోచనలు ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి ఆవరణలో శుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా స్వచ్ఛందంగా మార్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్, జిల్లా వైద్యాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటిని పొదుపు చేయాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ప్రతి నీటి చుక్కను పొదుపు చేయడంలో అందరూ భాగస్వామ్యులు కావాలని ఎంపీపీ మోపిదేవి హరినాథ్ బాబు అన్నారు. ప్రతి నెల నాలుగోవ శనివారం జరుగుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర, నీరు- మీరు కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆదేశాల మేరకు నిజాంపట్నం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మీ ఇంటి ఆవరణలో మరియు ఈ పొలాలలో ఇంకుడు గుంతలు తీసి నీటిని పొదుపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో , జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామి, పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్ ఖాన్, బోటు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ నాయుడు, సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతితోనే మనిషి మనుగడ సాధ్యం



నగరం, మేజర్‌న్యూస్: ప్రకృతిని కాపాడితే, మనిషి మనుగడ సాధ్యమని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. నీరు చెట్టు థీమ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం యోగా ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ యోగా యొక్క ప్రాధాన్యత తెలియజేస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. విస్తృతమైన చర్చల తరవాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుంది. ప్రత్యేకించి ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగ ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ అనే థీమ్ తో జరుపుకుంటున్నామని తెలియజేశారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ వై ఫణీంద్ర కుమార్ విద్యార్థిని విద్యార్థులచే సూర్య నమస్కారాలు, కూర్చుని, నిలబడి, బోర్లా, వెల్లికిలా పడుకుని చేసే ఆసనాలను ఆచరించారు. డాక్టర్ ఎస్. వినోద అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీచింగ్ అసోసియేట్ జి సూకరత్నం, కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంధ్యాల పాపయ్యశాస్త్రి వర్ధంతి సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు ఆధునిక సాహిత్య రంగంలో అత్యంత జనాదరణ పొందిన కవులలో కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి ఒకరిని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహా వర్మ ప్రశంసించారు .బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన కరుణశ్రీ 33వ వర్ధంతి సభకు సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. జంధ్యాల పాపయ్య శాస్త్రి రచనలు కరుణ రసభరితంగా ఉండేవని అన్నారు. అందుకే కరుణశ్రీ అనే వారి కలం పేరు సార్థకమైందని తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజాకవి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కరుణ శ్రీ కవిత్వం సులభశైలిలో సమకాలీన ధోరణిలో చక్కని తెలుగు నుడి కారాలతో వినసొంపుగా ఉంటుం దని ప్రశం సించారు. ఈ సభలో ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొద్దుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, కాళీ దాసు తదితరులు కరుణశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



## ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న ఎంపిపి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: యోగా డే సందర్భంగా బాపట్ల జిల్లా కార్పెంటర్ అసోసియేషన్ కన్వీనర్ కోడూరు వెంకటేశ్వర రావు కు ప్రభుత్వం విడుదల చేసిన యోగా దినోత్సవ ప్రశంసా పత్రాన్ని శనివారం భట్టిప్రోలు ఎంపీడీ వో కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలన్నదే యోగా ముఖ్య ఉద్దేశ్యమన్నారు.కార్యక్రమంలో ఎంపిపి లలిత కుమారి, ఎంపిడీఓ యస్. వెంకట రమణ,పల్లెకోన ఎంపీటీసీ దున్నా తిరుపతి బాబు, వైసీపీ నాయకుడు డి. నాగమల్లేశ్వర రావులు పాల్గొన్నారు.

## యోగాసనాలతో పులకించిన నిజాంపట్నం పాఠశాల





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 11 అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన నిజాంపట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో పంచాయితీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యం మరియు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ లు ముఖ్య అతిథులుగా యోగ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా హరినాథ్ బాబు మాట్లాడుతూ శరీరానికి, శక్తికి, మనసుకు, నిశ్శబ్దం, ఆత్మకు, ఆనందానికి యోగ ద్వారానే సాధ్యం అన్నారు. అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్ర రాష్ట్రంలో యోగాంధ్ర శిక్షణ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆశ ఒక్కలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శిగా ఉయ్యూరు



చుండూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుండూరు గ్రామ సర్పంచ్,చుండూరు మండల పరిషత్ మాజీ ఎంపీపీ ఉయ్యూరు అప్పిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మేధావుల విభాగ కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అధికారికంగా శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు సిఫార్స్ మేరకు అప్పిరెడ్డి ని పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సీనియర్ పార్టీ నాయకులు అప్పిరెడ్డి కి పార్టీలో పదవి రావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.అదే విధంగా తన నియామకానికి కృషి చేసిన పార్టీ ఇన్ చార్జ్ వరికూటి అశోక్ బాబుకు అప్పిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రజలందరికీ యోగా కార్యక్రమంపై అవగాహన కల్పించేదుకు అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేయాలని అమృతలూరు ప్రాజెక్టు ఐసిడియస్ అధికారిణి ఎ.లక్ష్మీదేవి అన్నారు. అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని వేమూరు, కొల్లూరు,భట్టిప్రోలు, చుండూరు,అమృతలూరు మండలాల పరిధిలోని సూపర్వైజర్ల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో యోగా దినోత్సవ వేడు కలు ఘనంగా జరిగాయి. అమృతలూరు మండల పరిధిలో సిడిపిఓ లక్ష్మీదేవి,కొల్లూరు మండల పరిధిలో సూపర్వైజర్ రజని,వేమూరు మండల పరిధిలో సూపర్వైజర్ అమృత వాణి,చుండూరు మండల పరిధిలో సూపర్వైజర్ శకుంతల, భట్టిప్రోలు మండల పరిధిలో సునీత,సంపూర్ణ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు యోగా సనాల కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్ర మంలో సూపర్వైజర్లు విజయలక్ష్మి,నాంచారమ్మ, బిపిసి యోగా లక్ష్మి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ఆధ్వర్యంలో యోగ ర్యాలీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భట్టిప్రోలు మండలంలోని గ్రామాలలో యోగా కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ వెంకటరమణ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు.తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి తన్నీరు లీలా అరుణ ఫణికుమార్,ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, పలువురు వీఆర్వోలు,యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.






# ప్రకాశం రామయ్యకు కన్నీటి వీడ్కోలు

**విద్యారంగంలో ఆయన సేవలు చిరస్మరణీయం**

**నివాళులర్పించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**నివాళులర్పించిన చీరాల, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యేలు మాలకొండయ్య, బిఎన్ విజయకుమార్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జబర్దస్త్ హైపర్ ఆది**

**అభిమానులు, ప్రముఖుల మధ్య పూర్తయిన అంత్యక్రియలు**

కందుకూరు, మేజర్‌న్యూస్: విద్యాదాతకు ఘన నివాళులు... బాధాతప్త హృదయంతో అభిమానులు అనుచరులు తెలుగు రాష్ట్రాల్లో పేరు పొందిన డాక్టర్ కంచర్ల రామయ్యకు కన్నీటి నివాళ్ళతో అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం ప్రకాశం కాలేజీ అధినేత కంచర్ల రామయ్య భౌతికకాయానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నివాళులు అర్పించారు. రామయ్య మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. శనివారం ఉదయం కళాశాల వద్దకు చేరుకున్న ఆయన, రామయ్య భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ఆసుపత్రి నుంచి పూర్తిగా కోలుకుని వస్తారని ఆశించామని, కానీ ఇలా వస్తారని అసలు ఊహించలేదు. ఇది ఒక తీరని లోటు అన్నారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రామయ్య కుమారులు శ్రీనివాస్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ లను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే రామయ్య సతీమణిని కలసి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు. కంచర్ల రామయ్య పార్థివదేహాన్ని నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది సందర్శించి నివాళులర్పించారు. ప్రముఖ విద్యావేత్త, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి డాక్టర్ కంచర్ల రామయ్య అంత్యక్రియలు శనివారం సాయంత్రం జరగగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. కంచర్ల రామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# ప్రతి రైతు వద్ద కొనుగోలు చేసేలా పనిచేస్తాం



**మొదటి పేజీ తరువాయి** కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. పొగాకు తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పంటను ఆరబెట్టి తీసుకురావాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. పొగాకు ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు పంట వెనక్కి వెళ్లకూడదని రైతు పంట కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రైతుల పండించిన బర్లి పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం మార్క్ఫెడ్ ను రంగంలోకి దించిన విషయం విధితమే... కొనుగోలు చేసిన బర్లీ నిల్వలను స్టోరేజ్ చేసేందుకు సరైన వసతులు లేక పోవడంతో ముందస్తుగా అందుబాటులో ఉన్న గోడౌన్లను పరిశీలించారు. మరోవైపు నూతన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ.... రైతులకు ధైర్యం చెబుతూ... ముందుకు సాగుతున్నారు. బర్లీ చివరాకు వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

### రెండు నూతన కేంద్రాలు ప్రారంభం

బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి నూతనంగా బి కే పాలెం, నాగులపాలెంలో రెండు కేంద్రాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, జిల్లా కలెక్టర్ వెంకట మురళిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు 20 శాతం లోపు తేమ ఉండేలా చూసుకోవాలని రైతులకు సూచించారు.అధికంగా ఉంటే కొనుగోలు కేంద్రాలలో తిరస్కరిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగులపాలెంలో ఓ రైతు చెందిన పొగాకు కొనుగోలకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి స్వయంగా ఎన్రోల్ చేశారు. అనంతరం చీరాలలోని కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యలతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. అనంతరం ఇంకొల్లులోని గోడాలను ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు.

# యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం

**11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి**



మార్టూరు, మేజర్‌న్యూస్: యోగా మన శరీరం, మనస్సును రెండింటిని అనుసంధానం చేసి, నిగ్రహ శక్తి పెంచి ప్రశాంతతను పెంపొందించడానికి ఎంతగానో సహాయపడుతుందని, ప్రకృతితో అనుసంధానమే యోగా అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం మార్టూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన 11 అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా అనేది మన మనసును నిగ్రహ శక్తితో ఉండేలా చేస్తుందన్నారు. ఎన్నో రకాల దీర్ఘకాలిక వ్యాధులకు యోగాను ఒక సాధనగా ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. భారతదేశంలో పుట్టిన యోగా 165 దేశాలలో విస్తృతంగా ప్రచారంలో ఉందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో విశాఖ వేదికగా రెండున్నర లక్షల మందితో ఒకేచోట కూర్చుని ప్రపంచానికి సందేశాన్ని ఇస్తూ యోగా డే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగా డేని విశ్వవ్యాప్తం చేశారని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు నమోదు అయిందని చెప్పారు. ఈ సందర్భంగా యోగా గురించి శివకేశవస్వామి 30 ఏళ్లకు పైగా యోగా సాధన చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.





# నిత్య జీవితంలో యోగా సాధన అవసరం

**మొదటి పేజీ తరువాయి** తిలకిస్తూ వున్నామన్నారు. స్థానిక శాసనసభ్యుల సహకారంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి జిల్లాలో యోగాంధ్ర క్యాంపెయిన్‌ను విజయవంతం చేసినందుకు ఎంపి మాగుంట జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో యోగాంధ్ర మాసోత్సవాలను ఘనంగా నిర్వహించినందులకు అన్ని శాఖల అధికారులకు, ఆయా శాఖల సిబ్బందికి, పూర్తి సహకారం అందించిన ప్రజాప్రతినిధులకు, యోగా సాధకులకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా 20వ తేదీ శుక్రవారం ఇదే మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో రాష్ట్ర స్థాయి యోగా జయప్రదంగా నిర్వహించిన మెప్మా, డిఆర్డిఏ పిడిలను ప్రత్యేకంగా అభినందిస్తూ, జిల్లాలో యోగా కాంపిటిషన్స్‌ను విజయవంతగా నిర్వహించిన సెట్నల్ సిఈఓను, ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి యోగా కాంపిటిషన్స్‌లో జిల్లా చెందిన ఏడుగురు గెలుపొందడం సంతోషదాయకమన్నారు. యోగ సాంగ్‌కు రాష్ట్రస్థాయిలో మన ప్రకాశం జిల్లాకు మొదటి బహుమతి రావడం జరిగిందని, సాంగ్‌ను ఆలపించిన



గాయకులు శరత్ కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల నుంచి అన్నీ ప్రాంతాల్లో యోగా ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి రోజూ యోగా సాధన చేయాలని కోరారు. అనంతరం యోగా ప్రతిజ్ఞ చేశారు. జిల్లాలో నెలరోజుల పాటు యోగాంధ్ర మాసోత్సవాలను ఘనంగా విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన జిల్లా అధికారులకు, యోగ సాధకులకు మెమెంటోలను ప్రదానం చేశారు. ప్రతి మూడో శనివారం నిర్వహించుకోనుచున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మినీ స్టేడియం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, బీసీ కార్పొరేషన్ ఈడి వెంకటేశ్వరరావు, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, డీఆర్ డిఎ, మెప్మా పిడిలు నారాయణ, శ్రీహరి, జిల్లా విద్య శాఖాధికారి కిరణ్ కుమార్, పశు సంవర్ధక శాఖ జేడి రవి కుమార్, డిఎస్ఓ పద్మశ్రీ, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డిఎస్డిఓ రాజరాజేశ్వరి, ఆయుష్ ఆర్డిడి వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## వైభవంగా పల్లకి సేవ

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వామి దేవస్థానం నందు శనివారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వామి వారి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్పాహారం దాత మునగా మాలకొండయ్య ధర్మపత్ని రమాలక్ష్మి కుమారుడు క్రిష్ణ కిషోర్ ధర్మపత్ని సుజాతలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి, కార్యదర్శి కొప్పరపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, కమిటీ సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు, ఉప్పాల సుబ్బారావు, పల్లా మాలకొండయ్య, సూరె వెంకటేశ్వర్లు, బచ్చలి భాస్కర్, పైడిమర్రి సుబ్బారావు, తడికమళ్ళ వెంకటేశ్వర్లు, ప్రసా దరెడ్డి, మహిళా భక్తులు శెట్టిపల్లి వాణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మలంపాడు గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో శనివారం సీతారాముల కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరిగింది. వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణం నిర్వహించారు. గ్రామానికి చెందిన రావి సూరయ్య దంపతులు పేటలపై కూర్చుని కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఒంగోలు కళాకారుల చేత పాటకచేరి నిర్వహించగా భక్తులు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సత్సంగ్ కార్యక్రమం నిర్వహించిన రజని



బాపట్ల మేజర్ న్యూస్: పట్టణంలోని త్యాగరాయ నగర్ లో వేంచేసి ఉన్న వేంకటేశ్వరస్వామి గుడిలో బండ్రెడ్డి రజని సత్సంగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామం, గోవింద నామాలు పఠనం చేసి మహిళలకు పండు తాంబూలం తో గిఫ్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేవాలయాలలో కార్యక్రమం లు చేసుకుంటూ, పిల్లలకి సనాతన దర్మం గురించి తెలియచేయాలి అని రజని అన్నారు. అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగినది. కార్యక్రమం లో కమిటీ మెంబెర్స్, పూజారి, సభ్యులు పాల్గొన్నారు.







# దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి: కలెక్టర్





సూర్యా ప్రతినిధి బాపట్ల: యోగా వలన కలిగే లాభాలను, ప్రయోజనాలను తెలుసుకొని దైనందిన జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. శనివారం, 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సూర్యలంక బీచ్ లో యోగ కార్యక్రమాన్ని 10వేల మందితో ఘనంగా నిర్వహించారు. యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కేర్ యోగా నాచురోపతి మెడికల్ కాలేజీ విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన యోగా ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జేత జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటింపజేసుకొని 175 దేశాలలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. నెల రోజుల నుండి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో, మండలాల్లో, ప్రతి పంచాయతీలో జరుపుకుంటున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈరోజు జాతీయ యోగా దినోత్సవంను విశాఖపట్టణంలో 5 లక్షల మందితో ఏకబిగిన నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో ఎక్కుతుందన్నారు. జూన్ 21న గతంలో గుజరాత్ లో ఉన్న రికార్డులను మన రాష్ట్ర ముఖ్యమంత్రి చెరిపేస్తున్నా రని, వాటిని తిరగరాస్తున్నారని అన్నారు. యోగ వలన ప్రయోజనాలు, లాభాలు అందరికీ తెలియాలన్నారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజ కవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, యోగాంధ్ర వలన ఆరోగ్యం, ఆనందం ప్రతి మనిషికి దక్కాలని ఆయన అన్నారు. యోగాంధ్ర ను ఒక ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య మాట్లాడుతూ, ప్రపంచంలోని సమస్త మానవాళికి యోగా వలన మంచి జరగా లని ఆయన అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఇంత ఘనంగా నిర్వహించడానికి కారుకులైన అధికారులను, యోగా గురువులను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, చీరాల శాసనసభ్యులు ఎం.మాలకొండయ్య శాలువా, మెమెంటో లతో సత్కరించారు. యోగా కార్యక్రమం అనంతరం బాపట్ల నగరవణంలో జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, జిల్లా అధికారులు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతుకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలి: కలెక్టర్





సూర్య ప్రతినిధి బాపట్ల : బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై మార్క్ ఫెడ్, వ్యవసాయశాఖ అధికారులు, ఎంపీడీవోలు మండల స్థాయి అధికారులతో శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతుల నుంచి ప్రతి ఆకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందనే విషయాన్ని రైతులకు తెలియపరచాలని కలెక్టర్ అన్నారు. సీఎం యాప్ లో రైతుల పేర్ల నమోదు వేగంగా చేపట్టాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1,961 మంది రైతుల వివరాలను సీఎం యాప్ లో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రభుత్వం ఉద్రించిన కరపత్రాలను రైతుల ఇళ్లకు వెళ్లి అందించాలన్నారు. హెచ్ డి ఆర్, హెచ్ డి ఎం నాణ్యమైనది, మద్యస్థమైన రకాల బ్లాక్ బర్లీ పొగాకును ఒకే రకం క్రిందకు చేర్చి కేజీ ధర రూ.120 లు ఇస్తున్నామన్నారు. నాణ్యత తక్కువగా ఉన్న హెచ్ డి ఎక్స్ రకం బ్లాక్ బర్లీ పొగాకును రూ.60 లతో కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ఒక్కొక్క కొనుగోలు కేంద్రంలో ప్రతిరోజు 50 టన్నులు పొగాకు పంట కొనుగోలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గడిచిన రెండు రోజుల్లో రూ.20 లక్షలు విలువైన 201 క్వింటాళ్ల పొగాకును కొనుగోలు చేశామన్నారు. ప్రస్తుతం ఏడు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతున్నాయన్నారు. కొనుగోలు ప్రక్రియ మూడు నెలల పాటు కొనసాగుతుందని ఆయన వివరించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు, రైతుల పేర్ల నమోదులో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. కంట్రోల్ రూమ్ పనితీరుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో టామ్ టామ్ నిర్వహించాలన్నారు. రైతుల పేర్లు నమోదు కాగానే వారి ఫోన్ లకు ఎస్ఎంఎస్ ద్వారా వివరాలు వస్తాయని, వాటిని కచ్చితంగా అనుసరించాలనే విషయాన్ని వారికి తెలియపరచాలన్నారు. పంటను కొనుగోలు కేంద్రానికి ఎప్పుడు తీసుకురావాలి, ఎంత మోతాదులో తెచ్చుకోవాలి అనే విషయాలు ముందస్తుగా ఫోన్ కి సమాచారం వస్తుందన్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి మాట్లాడాలన్నారు. అవసరమైతే రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారి పొగాకులో తేమను గుర్తించడానికి తేమ యంత్రాలను కొనుగోలు చేస్తామని చెప్పారు. కొనుగోలుపై ఎలాంటి దుష్ప్రచారం రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, ఉప కలెక్టర్ లవన్న, వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: కలెక్టర్







బాపట్ల, మేజర్‌న్యూస్: , పొగాకు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. శనివారం పర్చూరు "వేర్ హౌస్ గొడన్ "లో బ్లాక్ బర్లీ పొగాకు రెండవ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలులో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు చెప్పారు. అనంతరం పర్చూరు మండలం నాగులపాలెం గ్రామంలో రైతులు నిల్వ వుంచిన పొగాకు బేళ్లులను పరిశీలించారు. నాగులపాలెలో మహిళ రైతు పద్మావతి వివరాలను స్వయంగా సీఎం యాప్ లో కలెక్టర్ నమోదు చేశారు. అనంతరం చీరాల స్టేట్ వెర్ హౌస్ గొడన్ లో పొగాకు కొనుగోళ్ళు ను కలెక్టర్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబ శివరావు, చీరాల ఎమ్మెల్యే కొండయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేమలేని పొగాకు బేళ్లు కొనుగోలుకు తీసుకోని రావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్కుఫెడ్ జిల్లా మేనేజరు కరుణ,డిప్యూటీవ్ కలెక్టర్ లవన్న, తహశీల్దార్ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యకరమైన, ఆనందమైన జీవితం

## చీమకుర్తిలో అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఎమ్మెల్యే బియన్ విజయ్‌కుమార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలని, క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే ఆరోగ్యకరమైన, ఆనందమైన జీవితాన్ని అనుభవించవచ్చునని ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యం కోసం యోగా సాధన అసలు మరచిపోవద్దన్నారు. యోగా అనేది ప్రాచీన కాలం నుంచి వస్తున్న ఒక ఆధ్యాత్మిక శారీరక సాధన అన్నారు. అనంతరం గురుకుల పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కోసం ఎమ్మెల్యే బియన్ విజయ్ కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్, తహసిల్దార్ బ్రహ్మయ్య, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, ప్రిన్సిపాల్, టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాద్, యద్దపల్లి రాంబ్రహ్మం, కాట్రగడ్డ రమణయ్య, సూరంపల్లి హనుమంతరావు, రావిపాటి రాంబాబు, నియోజకవర్గ సలహాదారు గొల్లపూడి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, తాతనేని రాము, రామకృష్ణ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే నా లక్ష్యం

## మెగా జాబ్ మేళాలో ఎమ్మెల్యే మాలకొండయ్య





చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యుడు మద్దూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య కుమారులు అమర్నాథ్, మహేంద్రనాధులతో కలిసి జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈజాబ్ మేళాలో 40 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా సుమారు 3వేలకు పైగా నిరుద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగులు అధికంగా ఉన్న ప్రాంతాలలో చీరాల కూడా ఒకటని.. దీనిని దృష్టిలో పెట్టుకొని యువతకు ఉపాధి కల్పించాలని ఆశయంతో జాబ్‌మేళా నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో చీరాలలో ఒక స్కిల్ సెంటర్ ను నిర్మించి నిరుద్యోగ యువతకు చీరాలను ఆసరాగా మారుస్తానన్నారు. జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, మంచినీరు, మజ్జిగ, భోజనం వసతిని ఏర్పాటు చేశారు.

అనంతరం అన్నా క్యాంటీన్‌ని పరిశీలించి ప్రజలకు అక్కడ అందుతున్న భోజన వసతి సేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మద్దులూరి గౌరీ అమర్నాథ్, మద్దులూరి మహేంద్ర నాథ్, శివరాంప్రసాద్, బాలకృష్ణ, సురేష్, కౌన్సిలర్లు శ్రీనివాసరావు, లక్ష్మీ, సుబ్బయ్య, సత్యానందం, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పేద బిడ్డలు ఉన్నత విద్యావంతులు కావాలన్నదే టిడిపి లక్ష్యం




ముండ్లమూరు మేజర్‌న్యూస్: పేదల బిడ్డలు ఉన్నత విద్యావంతులు కావాలన్నదే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్ పనిచేస్తున్నారని సంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణ స్వామి అన్నారు పాఠశాలలోని వాటర్ ప్లాంట్ ను శనివారం సర్పంచ్ మహేశ్వరీ నారాయణస్వామి ప్రారంభించారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ ఆదేశాలతోమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు సర్పంచ్ కూరపాటి మహేశ్వరీనారాయణ స్వామి సహాయంతో నిర్మించబడిన వాటర్ ప్లాంట్‌ను గ్రామ సర్పంచ్ మాయ సూర్య నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడిసిహెచ్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు యస్.అరుణకుమారి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సాధనం యోగా

## యోగా ఆవశ్యకతను తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత విద్యార్థులదే: గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్‌న్యూస్: యోగ ఆరోగ్య సాధనమని తమ తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత విద్యార్థులు దేనని దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన యోగ ఆంధ్ర కార్యక్రమంలో చందలూరు హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరిక మానసిక ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ యోగ అభ్యాసం చేయడం అలవాటు చేసుకోవాలని డాక్టర్ లక్ష్మి కోరారు అనంతరం విద్యార్థులకు డాక్టర్ లక్ష్మి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పిడి సోము అంజిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు గురుప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారి అభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి కృషి

## సొంత నిధులతో యద్దనపూడి యనమదల రోడ్డు మరమ్మత్తులు



యద్దనపూడి, మేజర్‌న్యూస్: మోకాళ్ళ లోతు గుంతలు.. కంకర తేలి నడిచేందుకు వీలుకాని..అధ్వాన దుస్థితికి చేరిన రహదారి వాహన చోదకులు పడుతున్న అవస్థలను గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు తన సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. యద్దనపూడి – యనమదల ఆర్ అండ్ బీర్ రహదారి రాకపోకలకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేలా వేగవంతంగా చర్యలు చేపట్టారు. అనుకున్నదే తడువుగా ప్రొక్లైన్‌తో మోకాళ్ళ లోతు గుంతలను పూడ్చి వీటిని పెకలించి రోలర్ సహాయంతో పూర్తిగా చదును చేయించారు. ద్విచక్ర వాహదారులు, కార్లు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సులభతరంగా ప్రయాణించేందుకు మెరుగైన రాకపోకలకు మార్గం కల్పించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులకు స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు చేయించడం పట్ల ఆయా ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కలు పెంచడం సామాజిక బాధ్యత : తహసీల్దార్



పంగులూరు, మేజర్‌న్యూస్: మొక్కలు పెంచడం సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తహసిల్దార్ సింగారావు, ఎంపీడీవో స్వరూపరాణి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర భాగంగా నీరు చెట్టు కార్యక్రమంలో భాగంగా పంగులూరు గ్రామంలోని జిల్లాపరిషత్ హైస్కూల్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి సింగా రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూప రాణి, డిప్యూటీ యంపిడిఓ కె.సుమంత్, ఏపీవో కె.సంతో షం, ఏవో సుబ్బారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు, మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## యోగ శారీరిక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తుంది: ఎస్ఐ

తాళ్ళురు మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గుజ్జుల మణికంఠ రెడ్డి ధ్యాన యోగ కళ్యాణ మండపంలో ప్రపంచ యోగదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా స్థానిక ఎస్సై ఎస్.మల్లికార్జునరావు ఎంపీడీవో ధారా హనుమంతరావు తాసిల్దార్ కే సంజీవరావు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు రోజు ఒక గంట సమయం యోగాసనాలు వేస్తే వారి ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుందని ఆయన తెలిపారు. యోగ సాధకులు గ్రామంలో యోగా గురించి ప్రజలకు తెలిసే విధంగా ర్యాలీ నిర్వహించారు.

# మండలంలో ఘనంగా యోగాంధ్ర



పంగులూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవమును పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంగులూరు నందు మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయము సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు మండలంలోని అన్ని కార్యాలయముల సిబ్బందితో మండల స్థాయిలో యోగా కార్యక్రమము నిర్వహించారు. అనంతరం పంగులూరు గ్రామంలో యోగ పై అవగాహన కలిగిస్తూ యోగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి, మండల తహసిల్దార్ పి.సింగారావు, మెడికల్ ఆఫీసర్ (ఆయుష్) పి.ఎస్.ఆర్.వి.ఎస్.కృష్ణ కుమార్, డిప్యూటీ యం.పి.డి.ఓ. కె.సుమంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ బాల రాజేశ్వరి, పంగులూరు గ్రామ పంచాయితీ కార్యదర్శి బి.రాంబాబు , మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గుడిబండ్ల ఆదిరెడ్డి, చిలుకూరి హనుమంత రావు, పూనాటి రామాంజనేయులు (సింగరు), కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, గుడిపూడి రామారావు, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## కదిరిబాబురావు విద్యాసంస్థల్లో యోగాదినోత్సవం



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాలల్లో అంతర్జాతీయ యోగాదినోత్సవం వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల క్రీడామైదానంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్,అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులచే పిఇటి బి.రవీంద్రబాబు యోగాసనాలు చేయించారు. ఈకార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాదినోత్సవ వేడుకల్లో అధికారులు,నాయకులు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రమైన సిఎస్ పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య,ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల బిజెపి అధ్యక్షుడు ఇంఢ్లవెంకటసత్యం పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా యోగాట్రైనర్ అధికారులు,నాయకులు, విద్యార్థులచే పలురకాల యోగాసనాలు చేయించారు. ఈకార్యక్రమంలో డిఎల్ డిఓ,మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు,బిజెపి అధ్యక్షుడు ఇంఢ్లవెంకటసత్యం,సర్పంచులు శ్రీరాంపద్మావతి, కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి(చెర్లోపల్లె),ఎంఇఓ ప్రసాదరావు,ఇఓపిఆర్డీ రమణయ్య,ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మహేష్,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి పుండరీకాక్షరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నీసాబేగం, ఐసిడిఎస్ కృపావరం,పలువురు ప్రజాప్రతినిధులు,పట్టణ ప్రముఖులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు,స్థానికులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంత యోగాతోనే సాధ్యం




నగరం, మేజర్‌న్యూస్ : శారీరక, మానసిక ఆరోగ్యం యోగాతోనే సాధ్యమని తద్వారా మానసిక ప్రశాంతతో చేకూరుతుందని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. శనివారం యోగాంధ్రలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించారు. యోగా కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గం వైస్ ప్రెసిడెంట్ నర్రా వెంకటకృష్ణప్రసాద్, సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, యోగా ట్రైనర్ ఎంవి శివయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల ఎన్ఎస్‌ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ కేడెట్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో యోగా దినోత్సవాన్ని సిఐ మార్తూరి శ్రీరాంప్రసాద్ నేతృత్వంలో నిర్వహించారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# యోగాతోనే మానసికోల్లాసం





కొమరోలు, మేజర్‌న్యూస్: యోగాతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందని, శారీరక మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని శనివారం నాడు కొమరోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రపంచ పదకొండవ యోగా దినోత్సవం మండల స్థాయి కార్యక్రమంలో వక్తలు తెలియజేశారు. ఈ సందర్భ ంగా స్థానిక ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, తాసిల్దార్ భాగ్యలక్ష్మి లు మాట్లాడుతూ మండలంలో 14 గ్రామపంచాయతీలు 13 సచివాలయాల పరిధి,లో 106 కేంద్రాలలో సుమారు 15327 మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల టిడిపి పార్టీ నాయకులు ముత్తు ముల సంజీవరెడ్డి ,బోనేని వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య,ఎంఈఓ వెంకటరత్నం, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సద్గుణ రావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, అన్ని మండల శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పొదుపు మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మాజీ సైనికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల పరిధిలో యోగా కార్యక్రమాలు






భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,మరియు మన దార్శనిక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల పిలుపుమేరకు యోగా దినోత్సవ వేడుకలు మండల పరిధిలో శనివారం జరిగాయి. అందులో భాగంగా స్థానిక టీ ఎం రావు హైస్కూల్ భట్టిప్రోలు లో యోగా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా భట్టిప్రోలు మండల ఎం ఈ వో యన్ దేవరాజ్,ముఖ్యఅతిథిగా టి ఎం రావు హై స్కూల్ కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు విచ్చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు సారథ్యంలో పాఠశాల విద్యార్థి లెనిన్ యోగా గురువుగా అనేక యోగాసనాలను విద్యార్థిని, విద్యార్థులచే సాధన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ, మురళీధరరావు, సుబ్బారావు శ్రీనివాసరావు, యన్ సీసీ లక్ష్మీపార్వతి,సత్య రత్న, స్కూల్ కమిటీ చైర్మన్ సుగుణ కుమారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. యోగాసన కార్యక్రమాలు మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల తో పాటు స్థానిక మాతా కాన్వెంట్, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం,విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో విద్యార్థులతో నిర్వహించారు.

## నాటుసారాపై ప్రజలకు అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం మార్కాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, యం.వెంకట రెడ్డి వారి సిబ్బందితో కలసి దోర్నాల మండ లంలోని నల్లగుంట్ల, పనుకుమడుగు, చిలకచర్ల, తుమ్మల బైలు, డీఎంసీ. కాలనీ, బంధంబావి గ్రామాలలో దాడు లు నిర్వహించగా ఎటువంటి కేసులు లభించలేదు. తదుపరి ఆయా గ్రామాలలో పాత ముద్దాయిల ఇల్లు తనిఖీ చేయగా ఎటువంటి కేసులు లభించలేదు. తదుపరి ఆయా గ్రామాలలో గ్రామ పెద్దలతో కలిసి నాటుసారా నిర్మూలన కొరకు ర్యాలీ నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకట రెడ్డి మాట్లాడుతూ నాటు సారాపై ప్రజల్లో అవగాహన కల్పించి నాటు సారా నిర్మూలన కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది అని తెలిపారు. నాటు సారా వల్ల ప్రజలకు కలిగే ఆర్థిక సామాజిక ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. నాటుసారాయి సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే తమకు తెలియపరచాలని, సమాచారం తెలిపిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

# యోగా ఆరోగ్యానికి మార్గం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన యోగ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం వైభవంగా సాగింది.ఆదివారం ఏర్పాటు చేసిన యోగ ఈ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాస్, తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు, ఎస్సై టి.కిషోర్ బాబు విద్యార్థులతో కలిసి యోగాసనాల్లో పాల్గొనడంతో ప్రాంగణం ఉత్సాహంగా మారింది. టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి బరువు చేకూర్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో యోగ కార్యకమాలు నిర్వహించారు. యోగం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని నేతలు తెలియజేశారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధుల కలిసికట్టుగా ముందుకెళ్తే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందన్నారు.



## యోగా మన సంస్కృతి, మన సంపద

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హైస్కూల్ వేదికగా శనివారం 11వ అంతర్జాతీయ యోగా దే సందర్భంగా మండల తాసిల్దార్ సిహెచ్. అశోక్ రెడ్డి, ఎంపీడీవో ఎం.నాసర్ రెడ్డి, ఎంఈఓ ఎం.మస్తాన్ నాయక్, తెలుగుదేశం రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, జనసేన కన్వీనర్ కేతి వెంకట మురళి, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర, మల్లయ్య, దేవయ్య, మేజర్ పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, కృపాచారి, బ్రహ్మచారి, సచివాలయం సెక్రటరీలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజానీకం, అధికారులతో కలసి యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. బట్టు సుధాకర్ రెడ్డిమాట్లాడుతూ ప్రతి ఒక్క రూ వారి జీవితంలో యోగాను జీవన విధానంగా మలచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఆశ వర్కర్స్, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆవరణలో...



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గిద్దలూరు కోర్టు నందు యోగా గురువు జె.వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించడం జరిగినది. గురువు మనిషి దైనందిక జీవితంలో యోగ ఆవశ్యకతను వివరిస్తూ యోగాను ప్రతిరోజు ఆచరించడం ద్వారా రోగాల నుండి, మానసిక ఒత్తిడి నుండి బయటపడవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ఓంకార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంలో సర్పంచ్ మద్దిశెట్టి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలంలోని వెంగనగుంట గ్రామంలో జరిగిన అంతర్జాతీయ యోగాదినోత్సవం కార్యక్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్ మద్దిశెట్టి శైలజనరసింహ పాల్గొన్నారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి వాణి అధ్వర్యంలో గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దిశెట్టి శైలజనరసింహ, కార్యదర్శి వాణి, ఉపాధ్యాయులు,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం



## భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్

గిద్దలూరు మేజర్‌న్యూస్: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు జిల్లా పుంగనూరు అసెంబ్లీ సోమల మండలం జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్తులు, పాఠశాల సిబ్బంది పాల్గొని యోగాసనాలతో అలరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్‌శంకర్ మాట్లాడుతూ యోగా సాధనతో ప్రశాంతమైన జీవితం లభిస్తుందని, మానసిక వికాసంతో పాటు శారీరక ధృడత్వం మరియు ఏకాగ్రత పెంచుకోవచ్చని తెలిపారు. రోజూ కనీసం 40 నిమిషాలు యోగా చేయటం ద్వారా రోజంతా ఉత్సాహంగా ఉంటారని, ఒత్తిడిని అధిగమించటంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు. అంతే కాకుండా ఈ యోగ డే నుండి స్కూల్ లో ప్రతి తరగతి విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం యోగ 40 నిమిషాలు చేయిస్తామని స్కూల్ ప్రిన్సిపల్ తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పుంగనూరు అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్ సోమల మండల అధ్యక్షులు సోమల రాయల్ స్కూల్ విద్యార్థులు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది

## లాన్ టెన్నిస్ కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవం



గిద్దలూరు మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణం లోని లాన్ టెన్నిస్ క్రీడా ప్రాంగణం నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాటు చేయ బడినది. ఈ కార్యక్రమంనకు ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్.జీకే మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ యోగాసనాలు ప్రతిరోజు చేయడం వలన మనస్సు, మెదడు, శరీరము జీవశక్తిని పొంది నియంత్రణలో ఉంటాయి. ప్రాణయాయము, సర్వాసనము, భుజంగాసనము, జాతర పరివర్తన ఆసనము, ధనురాసనం, హఠ యోగము మొదలైన యోగాసనాల వలన మధు మేహవ్యాధి, రక్తపోటు, ఊబకాయము మొదలైన శారీర రుగ్మతలను అదుపులో ఉంచుకోవచ్చును. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి ఉపాధ్యక్షులు ఎన్ శివప్రసాద్ సంయుక్త కార్యదర్శి గంజి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేహదారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి యోగాసనాలు ఎంతో ఉపయోగ కరమైన అన్నారు ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ మురళి మోహన్ రెడ్డి కార్యదర్శి రాఘవులు, కోశాధికారి షేక్ ఖాదర్ బాషా, శ్రీకాంత్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, అబ్దుల్లా, భావన, యశోద, నాగ్ ,ఆర్యన్ రామచంద్రారెడ్డి కోటయ్య మహేష్ మొదలగు క్రీడాకారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగాడే



గిద్దలూరు మేజర్‌న్యూస్:పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల గిద్దలూరులో అంతర్జాతీయ యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి అయిన పోలా నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సూక్ష్మ వ్యాయామ క్రియలు మరియు యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ బాలు నాయక్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, విద్యార్థినీలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ముందుగా ఈ కార్యక్రమం ను పురస్కరించుకొని స్కూల్ గేమ్స్ మండల కోఆర్డినేటర్ గుర్రం శోభన్ బాబు యోగ వలన కలిగే ప్రయోజనాలు అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ప్రతి ఒక్కరు ఉదయాన్నే యోగ చేయడం వలన తీవ్రమైన మానసిక ఒత్తిడు ల నుండి ఉపశమనం పొందవచ్చని సూచించారు. ఆద్యంతం రెండు గంటల పాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు జి. స్వర్ణలత, ఎం.ధనలక్ష్మి పర్యవేక్షించారు.

## కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న ప్రభుత్వాలు




సంతమాగులూరు మేజర్‌న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు కార్పొరేట్ సంస్థలకు వ్యక్తులకు దోచి పెట్టేలా ఉన్నాయని సూపర్ సిక్స్ పథకాలను అన్నింటిని అమలు చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్సీ జెల్లీ విల్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సంతమాగులూరు మండల ఏడవ మహాసభకు హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల సిపిఐ కార్యదర్శిగా కాలేషా ఖాదర్బాషా సహాయ కార్యదర్శిగా ధనలక్ష్మి ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ మల్లెల ఏసోబు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా పడి దగ్ధమైన గడ్డివామి



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మార్టూరు తూర్పు బజార్ పుట్టా విలాస్ బాబుకు చెందిన సుమారు 60 వేల విలువ ఆస్తీ గలిగిన గడ్డివామి బాణసంచా పడి పూర్తిగా దగ్ధం అయింది. దీంతో సమాచారం అందుకున్న ఫైరు సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు.



## ఆసనాలతో అనంత ఫలితాలు

పొదిలి, మేజర్ న్యూస్: నిత్యం ఆసనాలు వేస్తే అనంత ఫలితాలు సొంతం చేసుకోవచ్చని నగర పంచాయతీ కమిషనర్ కే ఎల్ నారాయణ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేస్తూ సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కోరారు. శనివారం శనివారం స్థానిక విశ్వనాథపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుమారు వెయ్యి మందికి పైగా వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ నాయకులు ఈ సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొని యోగ ఆసనాలు వేశారు.యోగ శిక్షకులు అప్పల శంకర్ శిక్షణలో గత నెలరోజుల నుండి మున్సిపల్ కమిషనర్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల పిలుపు మేరకు చివరి రోజు ముగింపు వేడుకలను భారీ ఏర్పాట్ల నడుమ సంబరంలా నిర్వహించారు. దేశమంతా ఆరోగ్యంగా ఉంటే ప్రజలు ఆసుపత్రులకు వెళ్ళే స్థితిలో కి రాకుండా యోగ కాపాడుతుందని పలువురు వక్తలు తెలిపారు. కార్యక్రమంలో బెల్లంకొండ విజయలక్ష్మి గునుపూడి భాస్కర్, కాటూరి చిన్నబాబు, ఆవులూరి ఎలమంద, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస,ముల్లా ఖుద్దూస్, మీగడ ఓబులరెడ్డి,, బెల్లంకొండ విజయలక్ష్మి, బెల్లంకొండ శ్రీనివాసులు,కరిముల్లా బెగ్, ఎక్సైజ్ సిఐ అరుణ కుమారి, వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చైతన్య కళాస్రవంతి నాగశ్రీ, శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ పట్టాదారుల భూములకు సబ్ డివిజన్ చేసుకోండి: తహసీల్దార్



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలో రీ–సర్వే పూర్తి అయిన మూగ చింతల, కొండయపాలెం, దొండలేరు, సలకనూతల, మాదలవారిపాలెం, రామాయణ కండ్రిక, అక్కచెరువు, జువ్వలేరు, అన్నవరం, నిమ్మవరం, రాములవీడు, టి.సల్లూరు, ఈగలపాడు, కుంచెపల్లి, తుమ్మగుంట గ్రామముల నందు జాయింట్ పట్టదారులుగా నమోదు కాబడిన రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం మొదలైన పథకములు పొందటములో ఎదురుకొనుచున్న ఇబ్బందులు తొలగించుటకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ ను చేపట్టిందని తహసిల్దార్ ఎంజి కృష్ణారెడ్డి అన్నారు. దీనికి గాను రెవెన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ:550 రుసుమునకు మినహాయింపు ఇచ్చి కేవలము నామమాత్రపు ధరఖాస్తు రుసుము రూ:50/– సంబందిత గ్రామ సచివాలయములలో చెల్లించిన ఎడల జాయింట్ పట్టదారుల భూములను సబ్ డివిజన్ చేయ బడతాయన్నారు.ఈ ఉచిత సేవ అవకశాన్ని రైతులు సద్వినియోగము చేసుకోవాలని కోరారు.జూన్ 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంద ని చెప్పారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం




పొదిలి, మేజర్ న్యూస్: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని టుబాకో బోర్డుఆక్షన్ సూపరిటెండెంట్ జి.గిరి రాజా కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పొగాకు బోర్డులో ఆక్షన్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆక్షన్ మేనేజర్ ఎం.రోహిత్ రాజ్, బోర్డు సిబ్బంది మరియు సీజనల్ సిబ్బంది పాల్గొని యోగ ఆసనాలు వేసారు. యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ జీవన ప్రమాణంలో యోగాని చేర్చుకోవాలని కోరారు.

## లారీ ఢీకొన్న కారు మహిళ మృతి



బేస్తవారిపేట మేజర్ న్యూస్ : బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలో హైవే రోడ్డు మీద వెళ్తున్న క్రాంతి ట్రాన్స్ పోర్ట్ లారీని వెనకనుంచి కారు ఢీకొట్టిన సంఘటనలో ఓ మహిళ మృతి చెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారందరిని స్థానిక కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు అందరూ పొన్నూరుకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వ్యక్తిగత పనులపై వీరు నంద్యాలకు వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంపై బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రామయ్య భౌతికకాయానికి నివాళులర్పించిన గునుపూడి

పొదిలి, మేజర్‌న్యూస్: కందుకూరు పట్టణంలోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కంచర్ల రామయ్య భౌతికయాన్ని శనివారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుమారుడు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను పరామర్శించి ఓదార్చారు.











# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: శనివారం పలు కార్యక్రమాలలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ సరస్వతి కాలేజి ఏదురుగా అన్న సంజీవని జనరిక్ మెడికల్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఒంగోలు నగరంలోని శాసనసభ్యులు నివాసంలో సిఎంఆర్ ఎఫ్ ద్వారా ఒంగోలు నియోజకవర్గం లోని 32 మంది లబ్ధిదారులుకు రూ.22,76,000ల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## ఊరంతా ఉత్సాహం
## అచ్చమాంబ తల్లికి కళ్యాణోత్సవం



పామూరు, మేజర్‌న్యూస్: బొట్లగూడూరు పంచాయతీ పరిధిలోని రఘునాథపురం –కమ్మవారిపాలెం మధ్య వెలసిన శ్రీ అచ్చమాంబ పేరంటాలు అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ వెంగమ నాయుడు సమేత శ్రీ అచ్చమాంబ పేరంటాలు అమ్మవారికి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వ హించగా ఆలయం కళకళ లాడింది, శాస్త్రోక్తంగా జరిగిన ఈ వేడుకలో తల్లికి పట్టువస్త్రాలు, పుష్పాలంకరణలు, మంగళ వాయిద్యాలతో ఘనత సంత రించగా మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం ఊరంతా ఊరేగింపు ఘనంగా సాగగా మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహులు, ధర్మకర్త అడుసుమల్లి ప్రభాకర్, కమిటీ సభ్యులు దుద్దుకూరు మల్లికార్జున, గ్రామ పెద్దలు పాల్గొని తల్లి ఆశీస్సులు పొందారు.







# మేధాశక్తి ఆత్మశక్తిల కలయికే యోగా

**యోగా మన సంస్కృతి మన సంపద**

**యోగాతో ఆరోగ్యమైన సమాజం సాధ్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి మేజర్ న్యూస్. భారతదేశంలో యోగ వేల సంవత్సరముల నుండి అంతర్భాగమని మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి ఆత్మశక్తిల కలయికనే యోగ అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్లో శనివారం ఉదయం ఉత్సాహపూరిత వాతావరణంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా యోగాంధ్ర – 2025 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూఆరోగ్యమైన సమాజం సాధించాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆలోచనల రూపకల్పనే నేడు దేశవ్యాప్తంగా ఊరూరా యోగ ఒక కార్యక్రమంలోగా ఒక ఉద్యమం లాగా జరిగిందన్నారు.విశాఖపట్నంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్న యోగాంధ్ర గిన్నిస్ బుక్ అఫ్ రికార్డు హాలో సాధించిందని అన్నారు అదే స్ఫూర్తితో మనం దర్శి పట్టణంలో కూడా ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా అందరి భాగస్వామ్యంతో విజయవంతంగా యోగా దేను జరుపుకున్నాం అన్నారు.ఇదే స్ఫూర్తితో ప్రతి రోజు యోగా చేసి మన కుటుంబం, మన సమాజం ఆరోగ్యంగా ఉండేందుకు ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని డాక్టర్ లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ తో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి సీఐ రామారావు, తహసిల్దార్ శ్రవణ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ మహేష్, ఝాన్సీ హాస్పిటల్ అధినేత కోటిరెడ్డి, దర్శి మండల టిడిపి అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మాడపాకుల శ్రీనివాసరావు, బిజెపి నాయకులు తిండి నారాయణరెడ్డి, జనసేన నాయకులు పుప్పాల పాపారావు దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్న, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, స్కూల్ విద్యార్థులు, మహిళలు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగంతో ఆరోగ్యమే సాధ్యం

**లాయర్‌పేట యోగా మిత్ర మండలి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం**

**యోగ సాధనతో మానసిక ప్రశాంతత, జీవన నాణ్యత పెరుగుతుందని స్పష్టం**

**యోగ గురువులకు సత్కారం**

**ప్రజలకు చైతన్యవంతమైన సందేశం**

**యోగ మిత్ర మండలి చైర్మన్ సిద్ధా సూర్య ప్రకాష్ రావు**



సూర్యప్రతినిధి, ఒంగోలు: యోగం వ్యాయామం మాత్రమే కాదు ఇది జీవన మార్గం. నిత్యం యోగ సాధన చేసేవారు శారీరకంగా ధృఢంగా, మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. ఒత్తిడి తగ్గుతుంది, నిద్ర బాగా పడుతుంది, డయాబెటిస్, బిపి నియంత్రణలో ఉంటాయి. ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం యోగానికి కేటాయించాలి అని యోగా మిత్ర మండలి చైర్మన్ సిద్ధా సూర్యప్రకాశ రావు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని లాయర్‌పేట యోగా మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన యోగా కార్యక్రమం వేడుకల మధ్య జరిగింది. కార్యక్రమంలో యోగా గురువు ఉడుత ఆంజనేయులను అభ్యాసకులు ఘనంగా సత్కరించారు.యోగం భారతదేశానికి చెందిన విలువైన సంపద అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దాన్ని ప్రపంచానికి గర్వంగా పరిచయం చేశారని సూర్యప్రకాశరావు ప్రశంసించారు. యువత, మహిళలు, వృద్ధులు తేడా లేకుండా యోగ సాధన చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యోగా మిత్ర మండలి కార్యదర్శి చక్రపాణి, ప్రతినిధులు శేషు, అంజిరెడ్డి, గోలి తిరుపతిరావు, తాతా ప్రసాద్, వేణు పాల్గొన్నారు.



# ఒత్తిడిని జయించే సాధనం యోగా: జిల్లా ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగా గురువు సూచనలను అనుసరిస్తూ వివిధ యోగాసనాలను సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రూపాయి ఖర్చు లేకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుకునే మార్గాల్లో యోగా సాధన ప్రధానమైనదని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రధానిమంత్రి, ముఖ్యమంత్రి నేడు విశాఖలో యోగా డే సందర్భంగా 5లక్షల మందితో యోగా సాధన నిర్వహించడం జరిగింద న్నారు. ఈ యోగ కార్యక్రమంలో ప్రకాశం పోలీస్‌శాఖ నిర్వ హించటం జరిగిందన్నారు. యోగా ఒక సంజీవని లాంటిదని, కూర్చున్న చోటనే మనం చేసే ఆసనాలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా ఎస్పీ తెలిపారు. కావున యోగాని ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, దీనిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు టు టౌన్ సీఐ



శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్సైలు, యోగ గురువు మువ్వల శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షిద్దాం ప్రపంచాన్ని కాపాడుదాం

కొమరోలు, మేజర్‌న్యూస్: సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను నిషేధించి వస్త్ర, జూట్ సంచులను వాడి పర్యావరణాన్ని రక్షిద్దాం ప్రపంచాన్ని కాపాడుదామని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా శనివారం కొమరోలులోని గ్రామ ప్రధాన వీధుల వెంట నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డితో కలిసి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సద్గుణ రావు, ఎంఈఓ వెంకటరత్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, స్థానిక గ్రామపంచాయతీ ఈవో బ్రహ్మయ్య ,సిబ్బందితో పర్యావరణ పరిరక్షణకై మొక్కను నాటడం జరిగింది.






ఈ సందర్భంగా ప్రధాన రహదారి వెంట షాపుల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ బ్యాగులు, ప్లాస్టిక్ బాటిల్ అమ్మకాన్ని నిలిపివేయాలని అలాగే వస్త్ర మరియు జూట్ సంచులను వినియోగంలోకి తీసుకువచ్చి పర్యావరణాన్ని కాపాడాలని షాప్ యజమానులకు, షాపులు వద్ద చేరిన వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వినియోగదారులతో పర్యావరణాన్ని కాపాడటానికి నా దైనందిన జీవితంలో సాధ్యమైన అన్ని మార్పులు చేపడతామన్నారు.కార్యక్రమంలో ఎంఆర్‌సి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, షాపులో యజమానులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్ణ ఆంధ్ర - స్వేచ్ఛ ఆంధ్ర



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు స్వర్ణ ఆంధ్ర , స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సి. హెచ్.శ్రీనివాస్ రెడ్డి స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర గురించి చాలా చక్కగా విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. పరిసరాలు, పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని మన వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి ,పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని ఇంకా పరిశుభ్రత కొరకు ముందు అడుగు వేయాలని రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేయాలని అలాగే మన తోటి వారికి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సి. హెచ్.శ్రీనివాస్ రెడ్డి, వెంకటలక్ష్మి, పర్వీన్, అంజలి, రేఖ, మంజు, శైలజ, సువర్ణ, రషీదా, రాధిక రవికుమార్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతపోరుకు రండి: మెరుగు చాండ్ నాగ్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యువతకు నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ అమలు చేయనందున రేపు పెద్ద ఎత్తున యువత పోరు నిరసన కార్యక్రమానికి యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు మెరుగు చాండ్ నాగ్. బాపట్ల పట్టణం రథం బజార్ వైయస్సార్సీపి కార్యాలయంలో రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు యువత పోరు నిరసన కార్యక్రమం పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చందు నాకు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 23న అన్ని జిల్లా కేంద్రాలలో యువత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు పరచలేదని నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అమలు చేయలేదని, ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీని మర్చిపోయారని రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించకుండా ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని ఇందుకు నిరసనగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద యువత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించనున్నామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లాలోని నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు యువజన విభాగ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలీషా మృతి టిడిపికి తీరనిలోటు

### - డాక్టర్ లలిత్ సాగర్

దర్శి, మేజర్‌న్యూస్: ఎలీషా మృతి టిడిపికి తీరంలోని వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ భరోసా ఇచ్చారు. మండలంలోని చందలూరు గ్రామం లో పంద్రు ఎలీషా అనారోగ్య కారణంగా మృతి చెందగా విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ శనివారం వారి నివాసమునకు వెళ్లి ఎలీషా మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగయ్య, గొడుగు శ్రీను, అందం సత్యం, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న మండల టిడిపి నాయకులు సానె సుబ్బయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాలు ఇప్పించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నివాసముండే గృహాలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ కూచినపూడి గ్రామస్తులు టిడిపి నాయకుడు నల్లపాటి ఎల్లయ్య ఆధ్వర్యంలో శనివారం నిజాంపట్నంలోని ఇంన్చార్జి తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావుని కలిసి వినతిపత్రం అందించారు. కూచినపూడి గ్రామంలోని ఒకటవవార్డులో డీసీ నెంబర్ 150 /1 లో గత 60 సంవత్సరాల నుండి కుటుంబ సభ్యులతో 50 గృహాల వారు జీవనం సాగిస్తూ నివసిస్తున్నామని వారు వాపోయారు. ప్రభుత్వాలు మారిన మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేరన్నారు. మాయందు దయ ఉంచి మేము నివసించే గృహాలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరారు. స్పందించిన తహసిల్దార్ శ్రీనివాసరావు ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పట్టాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, గ్రామస్తులు ఉన్నారు.

## అద్దంకిలో యోగాంధ్ర విజయవంతం







అద్దంకి, మేజర్‌న్యూస్: యోగాదినోత్సవం సందర్భంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమం అద్దంకిలో దిగ్విజయంగా నిర్వహించారు. స్థానిక కోర్టు భవనములు సముదాయం వద్ద శనివారం సాయంత్రం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి డి. నాగవెంకటలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి .శ్రీసిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై. శ్రీనివాస రావు, గృహలక్ష్మి తోపాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. పట్టణ పరిధి లోని 10, గ్రామీణం లోని 17 సచివాలయాల వద్ద అధికారులు, ప్రజలు ఉదయ 6.30 గంటలకే యోగాసనాల్లో నిమగ్నమయ్యారు. పురపాలక కార్యాలయం వద్ద కమిషనర్ డి. రవీంద్ర, మేనేజరు బీ. శ్రీదేవి, ఔత్సాహికులు మన్నం త్రిమూర్తులు, అంజాద్ బాషా, యోగా శిక్షకులు చాగంటి శేషిరెడ్డి, తదితరులు ప్రజలచే యోగాసనాలు వేయించారు. కౌన్సిలర్లు అత్తులూరి రమేష్ బాబు, కొణిజేటి విజయలక్ష్మి, జాహీరా, చుండూరి మురళి సుధాకర్ అంకం నాగరాజు తదితరులు ఆయా సచివాలయాల వద్ద పాల్గొన్నారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల వద్ద ఉదయం ఉపాధ్యాయులు విద్యార్థులు యోగాసనాలు వేశారు. శింగరకొ ండపాలెం సచివాలయం వద్ద ఎంపీడీవో బి. సింగయ్య, మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ తదితరులు యోగాంధ్ర నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రదర్శన చేపట్టిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. అద్దంకి ఆర్టీసీ ఇంకొల్లు బస్టేషన్ వద్ద డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు, కార్మికులు యోగాసనాలు వేశారు.



## ఆంజనేయులును పరామర్శించిన డాక్టర్ లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటాచలంపల్లి గ్రామంలో టిడిపి నాయకులు పత్తిపాటి ఆంజనేయులు యాక్సిడెంట్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయనను టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ శనివారం ఆయన నివాసమునకు వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో దర్శి మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అంకాల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న మండల టిడిపి నాయ కులు సానె సుబ్బయ్య, అంజి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం

కొండేపి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ఉదయం 7గంటలకు ప్రధానోపాధ్యాయులు బి.కోటిరెడ్డి ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్వాల లక్ష్మీ యోగా కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఆరోగ్యానికి యోగా ఆవశ్యకతను ప్రజలు గుర్తించాలని అన్నారు. ఉకార్యక్రమంలో గ్రామ పెద్దలు బి నారాయణ స్వామి ఆంజనేయులు.శ్రీహరి ,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం వేడుకలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని హస్నాన బాద్‌లోని మండల పరిషత్ మోడల్ స్కూల్ నందు యోగా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ యోగాసనాలు చాలా అవసరమని అన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ జీవితంలో నిబద్ధతో కూడిన అలవాటుగా చేసుకోవాలన్నారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇతరులకు వివరించాలన్నారు. అలాగే విద్యార్థులు కూడా కేవలం చదువు మాత్రమే కాకుండా యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్. రత్న ప్రసాద్, స్కూల్ ఛైర్మన్ పి. పెద్దిరాజులు, వీఆర్వో సునీత, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాసు, ఓ.చిన్న రోశయ్య, వై.బాబు, కే.వెంకట్ నారాయణ, ఓ.వెంకట్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# లేబర్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి: సిఐటియు




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు వ్యతిరేకంగా చేపట్టిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డీకే యం రఫీ పేర్కొన్నారు. శనివారం స్థానిక కందుల ఓబుల్ రెడ్డి డిగ్రీ కళాశాల నందు సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ సభకు భూతపాటి అమృత రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తూ కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తున్నారు. 11 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, వ్యవసాయ, విద్య, వైద్యం దేశంలోని సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పేం దుకు కార్మిక చట్టాలను సవరిస్తున్నారు. అందులో భాగంగానే కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోళ్లను తీసుకొస్తున్నారు. మరో ప్రక్క నిత్యవసర వస్తువులు ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారు అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు టి.తిరుపతిరావు, అన్వర్ బాషా మాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకులు పెరుగుతున్న కార్మికుల జీతాలు పెరగటం లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసరదారులకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచాల్సి ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా జూలై 9వ తేదీన అఖిలభారత సార్వత్రిక సమ్మెకు దేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. సిఐటియు మండల నూతన కమిటీ, బేస్తవారి పేట మండల సిఐటియు నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక ఓబుల్ రెడ్డి కళాశాలలో నిర్వహించిన మహాసభల అనంతరం మండల కన్వీనర్‌గా గన్నెపూడి అబ్రహం, కోకన్వీర్గా డి.తిరుపతయ్య, కమిటీ సభ్యునిగా గోనె రమేష్, మేడం లక్ష్మయ్య, లక్ష్మీ రాజ్యం, డి.పాచామి యా, మంజు వాణి, డి.కాశయ్య, రహీం, వినోద్, డి.బాబులు, పాండు, నాయబ్ రసూల్, ప్రవీణ్ కుమార్, పి.రామసుబ్బయ్య, రాజేశ్వరి, జే.కేరి బాబు సభ్యులుగా ఎన్నుకు న్నారు. ఎన్నుకోబడిన సభ్యులు కార్మికుల వేశాపోగు శ్యాంబాబు చిలకరాజు, బొగ్గ వెంకటేశ్వర్లు, కొర్రపాటి యోబు సమస్యల పట్ల కృషి చేస్తామన్నారు.



## అవగాహనతోనే మలేరియా, టిబి నివారణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: అవగాహనతోనే మలేరియా, టిబి నివారించవచ్చునని ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సాయి శ్రీ చరణ్ అన్నారు. మలేరియా,టిబి అవగాహన,మాసోత్సవాలు సందర్భంగా మండలంలోని పెదగంజాం గ్రామంలో చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యదికారి డాక్టర్ సాయి శ్రీ చరణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి శ్రీ చరణ్ మాట్లాడుతూ మన పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లారిచిన నీటిని తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చిరంజీవి, 104 డిఇఓ పోదిలి రాఘవ, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రంలో 'యోగ సంగమం'



దర్శి, మేజర్‌న్యూస్.: అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్వారా యోగా స్పెషలిస్ట్ టి.మానస యోగ ఆసనాలు వాటి యొక్క ప్రయోజనాలను కె.వి.కె సిబ్బందికి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఆ తరువాత ఆసనాలను వారితో చేయించాలి, ఏ ఆసనం ఏ విధంగా జీవిత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉపయోగపడుతుందో ఈ కార్యక్రమం ద్వారా వివరించారు.

## నారాయణస్వామి దేవస్థానంలో యోగాంధ్ర వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు దేవాదాయ అధికారుల సూచనల మేరకు యోగాంధ్ర అంతర్జాతీయ యోగాదినోత్సవం కార్యక్రమం శనివారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రధానఅర్చకులు యం.ప్రసాదుశర్మ సిబ్బందిచే వివిధ యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి యోగా సంజీవని అని ప్రతిఒక్కరు దినసరి చర్యల్లో యోగాసనాలు చేయాలని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా యోగాంధ్ర నిర్మాణానికి కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇఓ, అర్చకులు, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి, అమరావతి గ్రౌండ్, కనిగిరి కోర్టు, సమీకృత బాలికల వసతి గృహంలలో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా యోగ ఆసనాలు, ప్రాణాయమం, ధ్యానం చేశారు. ప్రతి రోజు యోగ చేయడం ద్వారా శారీరక ఉల్లాసం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. యోగ చేయడం ద్వారా కలిగే లాభాలు గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎల్డివో శ్రీనివాసరెడ్డి ,ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, తహశీల్దార్ రవి శంకర్, ఎంపిడిఓ ప్రభాకర్ శర్మ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, టీడీపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## జాయింట్ ఎల్పీఎం వల్ల లబ్ధి కోల్పోకండి



పామూరు, మేజర్ న్యూస్ : రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ పథకాల నుంచి వంచించుకోకుండా సబ్ధంగా చర్యలు తీసుకోవాలని పామూరు తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు సూచించారు. పామూరు మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్పీఎం కలిగిన భూముల వివరాలు ఎక్కువగా నమోదు కావడంతో, కొందరు లబ్ధిదారులు తల్లికి వందనం పథకానికి అనర్హులుగా మారినట్లు గుర్తించామని చెప్పారు.ఈ సమస్యను నివారించాలంటే జాయింట్ ఎల్పీఎంలను సింగిల్ ఎల్పీఎంగా మార్చుకోవడం తప్పని సరిగా మారిందని వివరించారు. ఇందుకోసం సబ్ డివిజన్ ప్రక్రియకు ఈనెల 30వ తేదీ వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ సామాన్య రైతుల శ్రేయస్సు కోసమేనని, కానీ భూ సమాచారం లోపాల వల్ల లబ్ధి కోల్పోవడం తగదని అన్నారు. సింగిల్ ఎల్పీఎంగా మారితే భవిష్యత్తులో ఏ పథకం నుంచైనా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించిన గ్రామాలు అనుమల కొండ, బలిజపాలెం, మోట్రావులపాడు, చిలకపాడు, వగ్గంపల్లి, నాసికత్రయంబకం, పుట్టం నాయునిపల్లి, కర్రోళ్లపాడు, దాదిరెడ్డిపల్లి, కంబాలదిన్నె ఈ గ్రామాల్లోని రైతులు తహసిల్దార్ కార్యాలయంలో ప్రత్యక్షంగా సంప్రదించి తమ భూముల వివరాలను సరి చేసుకోవాలని తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు సూచించారు.



## గేదెను ఢీకొన్న జోథ్‌పూర్ ఎక్స్‌ప్రెస్

చీరాల, మేజర్‌న్యూస్: గేదెను ఢీకొని.. అరగంట సేపు రైలు ఆగిన సంఘటన బాపట్ల జిల్లా చీరాలలో చోటుచేసుకుంది. ఒంగోలు వైపు నుంచి వస్తున్న జోథ్ పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ చీరాల ఫైర్ ఆఫీస్ గేటు సమీపానికి చేరుకోగానే ఓ గేదెను బలంగా ఢీకొంది. దీంతో పట్టాలపై సుమారు 30 నిమిషాల పాటు రైలు నిలిచిపోయింది. రైలు ఒక్కసారిగా ఆపడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. వెంటనే చీరాల రైల్వే స్టేషన్‌కు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి చేరుకొని రైలు ఇంజన్ కింద ఇరుక్కుపోయిన గేదె కళేబరాలను తొలగించారు. అనంతరం రైలు అక్కడ నుంచి వెళ్ళిపోయింది. గేదె కళేబరాలు రైలు ఇంజన్‌లో బలంగా ఇరుక్కుపోవడంతోనే సమస్య ఏర్పడిందని రైల్వే అధికారులు తెలిపారు.

## బిజేపి తీర్థం పుచుకున్న సిపిఐ, వైసిపి నాయకులు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం బీజేపీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా ఆధర్యంలో కర్లపాలెం మండలంలో కొత్తనందాయపాలెం , కర్లపాలెం గ్రామాలలోని సీపీఐ, వైసిపీ నాయకులుకేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.జిల్లా అధ్యక్షులు బంగారు బాబు కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.అధ్యక్షులు మాట్లాడుతు కర్లపాలెం మండలంలో ఉన్న నాయకులు ,కార్యకర్తలు అందరూ కలసి గ్రామ ,గ్రామానా పార్టీ ని బలోపేతం చేయాలని కొరారు. పార్టీలో చేరిన సన్నమూరి శ్రీనివాసరావు,జిడుగు వెంకటా చారి ,ముదిన నాగబాబు,పులుగు ఊర్ల రెడ్డి,పిట్టు శివారెడ్డి ,మరి కొంతమంది భారతీయ జనతా పార్టీ నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమములోజిల్లా ప్రధాన కార్య దర్శులు శాస్త్రి ,గణేష్ బాబు కర్లపాలెం మండల అధ్యక్షులు పిట్టి సాంబిరెడ్డి బాపట్ల మండల ,పట్టణం అధ్యక్షులుపేరి రెడ్డి ,బాల నారాయణ ,జాతీయ కౌన్సిల్ సభ్యులు బాబు నాగేంద్ర ,కొక్కిలి గడ్డ శ్రీనివాసరావు, వివిఆర్ బాబు పాల్గొన్నారు.

## తహసీల్దార్ హుస్సేన్‌ను కలసిన టిడిపి యువనేత మన్నేపల్లి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల మండల తహశీల్దారుగా భాద్యతలు చేపట్టిన షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను శనివారం సిఎస్ పురం పట్టణానికి చెందిన టీడీపీ యువనేత, గ్రామపంచాయితీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు, టిడిపి యస్సీసెల్ రాష్ట్రకార్యదర్శి దాసరి మల్లికార్జున, పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో రైతుల రెవెన్యూ భూసమస్యలను ప్రస్తావించి పరిష్కరించాలని తహశీల్దారును కోరారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ప్రజలకు రైతులకు అందుబాటులో ఉండి సక్రమమైన వివాదరహిత రెవెన్యూ భూసమస్యలను పరిష్కరిస్తానని నాయకులకు తెలిపారు.

## వంద మందికి నేత్ర వైద్య పరీక్షలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రామాలలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు కుంచాల నాగిరెడ్డి రెడ్డి సేవా మిత్ర సభ్యులను కొనియాడారు. కర్లపాలెం మండలం పాతనందయపాలెం గ్రామంలో రెడ్డి సేవా మిత్ర ఆధ్వర్యంలో నాగిరెడ్డి సహకారంతో రేపల్లె ఫోకస్ కంటి వైద్యులు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ కె. కిషోర్ పాల్గొని 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళ, కంటి శుక్లాల ఆపరేషన్ కు సిపార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు గోవర్ధనరెడ్డి, అక్కల రమణారెడ్డి, రావి గోవింద రెడ్డి,గోపిరెడ్డి, పగడం రామచంద్రారెడ్డి,తంత్రి సుధకుమార్, గంగాధరరెడ్డి,శ్రీనివాసరెడ్డి, ఫోకస్ కంటి వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ఈవెంట్‌లో మేనేజర్ బాబు





- లిక్కర్ స్కాంలో వైసిపి నేతలు జైలుకే
- జగన్ హయాంలో అభివృద్ధి లేదు అప్పులే
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శ
- ఘనంగా ప్రారంభమైన సిపిఐ ప్రకాశం జిల్లా మహాసభలు

దర్శి, మేజర్‌న్యూస్: మోడీ ఈవెంట్ మేనేజర్ చంద్రబాబు నాయుడు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఎద్దేవా చేశారు. ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా మహాసభలు జిల్లాలోని దర్శి పట్టణంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాను అందరూ చేయవలసిందేనని, ఆరోగ్యకరమైందని పేర్కొన్నారు. యోగ కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని కాకుండా దేశం మొత్తం చేస్తుందన్నారు. అయితే మోడీ తన ఈవెంట్ ను అద్భుతంగా ప్రచారం చేసుకునేందుకు బిజెపి పాలక రాష్ట్రాలలో కాకుండా ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు బాగా చేస్తారని గుర్తించి, విశాఖపట్నంలోని యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రధాని హాజరయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసేందుకు చంద్రబాబు నాయుడు నెల రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, అధికారులను, ప్రజా ప్రతినిధులను, ప్రజలను ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు పురమాయించారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం యోగ ఆంధ్ర విజయవంతం చేయటం, గిన్నిస్ బుక్‌లో రికార్డు నమోదు చేయడమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు పని చేశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా జగన్ బాటలోనే నడుస్తుందన్నారు. అప్పులు తీసుకువచ్చి పాలన సాగిద్దామని చూస్తున్నారన్నారు. ఈపాటికి అమరావతి పేరుతో రూ. 31 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. మరో 31 వేల కోట్లు అప్పులు తీసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అప్పులు తీసుకురాకుండా పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో కూడా రాష్ట్రం లేదని పేర్కొన్నారు. అప్పులు తీసుకురాటమే లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. చిన్న చిన్న ప్రాజెక్టులపై దృష్టి సాధించకుండా పోలవరం బనకచర్ల వంటి భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారన్నారు. నిరుద్యోగ భృతి, రైతులకు పెట్టుబడి సాయం, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.15 వందల ఆడబిడ్డ నిధి, జాబ్ క్యాలెండర్ వంటి ఇచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు మరిచారన్నారు. రాష్ట్రాన్ని మరింత అప్పుల ఊబిలోకి నెట్టకుండా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా హితవు పలికారు. సిపిఐ ప్రజా పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఆగస్టు 23, 24, 25వ తేదీలలో ఒంగోలులో నిర్వహించే సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 23వ తేదీన జరిగే బాధి ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలలో వేలాదిమంది ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా మహాసభలకు అధ్యక్ష వర్గంగా యాసిన్, లక్ష్మి, రమేష్ వ్యవహరించారు. మహాసభల జెండాను సిపిఐ సీనియర్ నాయకులు అందే నాసరయ్య ఎగురవేశారు. మహాసభలలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.వెంకట్రావు, వద్దే హనుమారెడ్డి, కే.వీరారెడ్డి, డి.శ్రీనివాస్, ఎం.విజయ, ఎస్.రావమ్మ, ఆర్.రామకృష్ణ, నల్లూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి నివారణపై అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా వైద్య అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ క్షయ వ్యాధి అంటువ్యాధని క్షయరోగి తగ్గినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతుంది ఈ వ్యాధిని నివారించుటకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చుక్కా రత్న మన్మోహన్, మెడికల్ ఆఫీసర్లు, హెచ్ఐవోలు, ఎం ఎల్ హెచ్ పి ఎల్ యు, ఏఎన్ఎంఎస్, ఆశా వర్కర్లు జిల్లా వైద్యాధికారి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జీవితంలో యోగా ఒక భాగం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: జీవితంలో యోగాను ఒక భాగంగా ప్రతి ఒక్కరు చేసికోవాలని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు అన్నారు. కర్లపాలెం రామకృష్ణ సేవా సమితి లో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గత 7 సంవత్సరాల నుంచి యోగా నేర్పుతున్న ఆలపాటి సాంబశివరావును వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బరావు, రిటైడ్ ప్రిన్సిపాల్ తుమ్మల శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనూష, శ్వేతా, నాళం అనిత,తునుగుంట్ల లలిత బాబు తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరులో యోగా దినోత్సవం



టంగుటూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన టంగుటూరులో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. పెద్ద మసీదు వద్ద జరిగిన యోగా కార్యక్రమంలో యోగ శిక్షకులు అబ్బూరి వరప్రసాద్ రావు అధికారులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజల చేత యోగ అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, టంగుటూరు తహసిల్దార్ గుండ్ల తోటి ఆంజనేయులు, సర్పంచ్ ఎం మమత, పలువురు నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు, అనంతరం యోగ ధ్రువీకరణ పత్రాలలో పలువురికి అందించారు.

## ఆదర్శపాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈనెల 24వ తేదీ లోపు ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా మండల విద్యాశాఖాధికారి పివి రమణయ్య శనివారం తెలిపారు.మండలంలోని వీరేపల్లి ఏపీ మోడల్ పాఠశాల నందు బాలికల హాస్టల్ ఏర్పాటు చేస్తు న్నారు.హాస్టల్ నిర్వహణ కోసం తాత్కాలిక ప్రాతపదికిన వార్డెన్, ఇన్స్ట్రక్టర్, ఇద్దరు వంట పనివారు వారి సహాయ కులు ఒకరు, వాచ్మెన్ పోస్టులకు మహిళలు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని విద్యాశాఖాధికారి తెలిపారు. వివరాలకు మండల విద్యాశాఖా కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## పూర్వీకులు మనకిచ్చిన సంపద యోగ: ఎం.వి.రమణ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆర్తి సంపద యోగా అని, యోగ చేసినట్లయితే ఆరోగ్యంగా ఉండవచ్చునని, యోగాతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం గా ఉండవచ్చని, ప్రతి ఒక్కరూ ఒక గంట సేపు తమ శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొనుటకు యోగా చేయాలని ఎం.వి.రమణ కోరారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం లలో శనివారం ఉదయం యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్య పరిశీలకులుగా హాజరైన మండల ప్రత్యేక అధికారి ఎంవి రమణ, తహసిల్దార్, ఎంపీడీవో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు యోగా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ యోగ చేయుట వలన మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, జ్ఞాపకశక్తి, ఒత్తిడి తగ్గుతుందని, శరీరంలోని అనేక రుగ్మతులు తొలగిపోతాయని ప్రతి ఒక్కరూ ఒక గంటపాటు యోగా చేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంవి. రమణ, ఇంచార్జ్ ఎంపీడీవో ఆర్. జనార్ధన్, ప్రధానోపాధ్యాయులు మాధవి లత, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, కేజీబీవీ ఎస్ఓ ఆవుల సునీత, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తోటవారిపాలెంలో యోగా డే



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని తోటవారిపాలెంలో మై భారత్ సహకారంతో కార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యోగ డే వేడుకలు నిర్వహించారు. సందర్భంగా పలు యోగాసనాలు వేసి యోగాపై అవగాహనా కల్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో దిన చర్యగా ఉండాలన్నారు. యోగా వలన మనిషి జీవితంలో అనందం, ఆరోగ్యం రెండూ ఉంటాయని చెప్పారు. అదే విధంగా వ్యాధులు దూరమైన మానసిక దృఢత్వం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, వెల్ఫేర్ సెక్రటరీ మారుతీ నారాయణ, ఏసుమ్మ, రేణుకదేవి, అర్చన, శ్రీనివాసరావు, పద్మావతి, వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి మహిళలకు పథకాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: స్వయం ఉపాధి సంస్థల మహిళలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని లీడ్ బాంక్ మేనేజర్ శివకృష్ణ అన్నారు. కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితి లో యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా నిర్వహిస్తున్న కుట్టుశిక్షణ కేంద్రంను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా శివకృష్ణ ,యూనియన్ బాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఉపాధ్యాయులు గోపి,పెదగోల్లపాలెం గ్రామ మాజీ సర్పంచ్ ,ఆదర్శ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు పందరబోయిన సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంపిడివో జనార్ధన్ బాధ్యతలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్.: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఇన్చార్జ్ ఎంపీడీవోగా ఆర్. జనార్ధన్ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్చార్జ్ ఎంపీడీవో గా దర్శి ఎంపీడీవో కృష్ణమూర్తి పని చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ఆర్. జనార్దన్ ను కార్యాలయం సిబ్బంది సాలువాలు, పూలదండలతో ఘనంగా సన్మానించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



కనిగిరి, మేజర్‌న్యూస్: కంటి చూపు లేనివారికి చూపు కలిగించడమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకోసం నిరంతరంగా నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని శంకర కంటి ఆసుపత్రి ప్రతినిధి రవి తెలిపారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్వర్యంలో మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జననీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించాయి. వృద్ధులు భారీ స్థాయిలో స్పందన లభించింది. వందలాది మంది నేత్ర సర్వీసుల కోసం శిబిరానికి తరలివచ్చారు. వైద్య శిబిరంలో పాల్గొన్నవారికి శంకర ఆసుపత్రి వైద్య బృందం బీపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ వి.శ్రీనివాసులు కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేయడమే కాకుండా, కంటి ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించారు. ఈ శిబిరంలో మొత్తం 556 మంది కంటి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారు. ఎంపికైన వారిని విడతల వారీగా శంకర ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో తరలించేందుకు ఎమ్మెల్యే డా.ఉగ్రనరసింహారెడ్డి స్వయంగా ఏర్పాట్లుచేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లుగా కరణం అరుణ, ధనలక్ష్మి, నాగమణి, షేక్ షరీఫ్, రోశయ్య, అశోక్, రాజేష్, రాజా, నరసయ్య, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయశాఖ రాయితీలను వినియోగించుకోవాలి: యంపీపీ



తాళ్ళురు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలను సరఫరా చేస్తుందని, రైతులు తీసుకొని, విత్తుకొని, 40రోజులకు నేలలో కలియించి దున్ను కుంటే నేల, ఆరోగ్యంగా ఉంటుందని, రైతు సంక్షేమం కోసం ఇస్తున్నీ రాయతీలను. రైతులు వినియోగించుకోవాలి అని యం పీపీ తాట కొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి అన్నారు, వ్యవసాయ కార్యలయంలో 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ అధికారి . ప్రసాదరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 15 క్వింటాలు పచ్చి రొట్టె విత్తనాలు రైతులకు సరఫరా చేయడం జరిగిందని, ఇంకాఅవసరమైన వారు రైతు సేవా కేంద్రాల్లో నగదు చెల్లించి, రిజిస్ట్రేషన్ చేసుకుంటే, వారికి అంద చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. సర్పంచ్ చార్లెస్ సర్జన్ ఎంపీటీసీ ప్రభుదాసు మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు శాగం కొండారడ్డి గోపిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి. ఐడమ కంటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## గ్రామ సర్వేయర్ల సమస్యల పరిష్కరించండి



పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామ సర్వేయర్ల సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని మండల తహసిల్దార్ సింగారావు కు మండలంలోని గ్రామ సర్వే యర్ అంతా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్వేయర్ల మండల అధ్యక్షులు బి మధుబాబు మాట్లాడుతూ రేషనలైజేషన్ ట్రాన్స్ఫర్ ప్రక్రియ అమలు చేయు విధానంలో తీవ్ర నష్టం జరుగుతుంద న్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలుపుతూ ఉన్నతాధికారులకు వినతి పత్రాలను అందజేస్తున్నామని తెలిపారు. గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహసిల్దార్ సింగారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.



## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: యోగా తోనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మండల తహసిల్దార్ ఎన్.వాసు అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన వెలిగండ్లలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, మండలంలోని 12 సచివాలయాల పరిధిలో అంతర్జాతీయ యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగాలో భాగంగా ఆసనాలను వేశారు. ఈ సందర్భంగా యోగా కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, తహసిల్దార్ ఎన్.వాసు పాల్గొని మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్యాన్ని సాధించడంలో యోగా కీలకపాత్ర పోషిస్తుంద న్నారు. ఆధునిక జీవన శైలిలో ఉత్పన్నమవుతున్న ఒత్తిడని తగ్గించడంలో యోగా ఆయుధంలా పనిచేస్తుందన్నారు. యోగతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులను అదుపు చేసేందుకు వీలుంటుందన్నారు. ప్రతిరోజు గంటపాటు యోగా చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా యోగాసనాలు ప్రాణాయామం, సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, తాహసిల్దార్ ఎన్.వాసు, మండల విద్యాశాఖ అధికారులు దాస్ ప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని పులికొండ గ్రామంలో మండల వైయస్సార్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాదినేని వెంకటరావు తండ్రి వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ సాదినేని సుబ్బారావు దశదిన కర్మ కు ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావి లక్ష్మయ్య, సర్పంచ్ మక్కెన రాజేంద్ర కుమార్, క్రిష్టిపాటి శ్రీనివాసరెడ్డి, బ్రహ్మయ్య, మూలె రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయులుని పరామర్శించిన డాక్టర్ లలిత్‌సాగర్

దర్శి మేజర్‌న్యూస్: మండలంలోని వెంకటాచలం పల్లి గ్రామం లో టిడిపి నాయకులు పత్తిపాటి ఆంజనేయులు యాక్సిడెంట్ అయ్యి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయన ను టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాలు లలిత సాగర్ శనివారం ఆయన నివాసమునకు వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అంకాల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న మండల టిడిపి నాయకులు సానే సుబ్బయ్య, అంజి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## యోగాతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం




చీరాల, రూరల్‌న్యూస్: చీరాల మండలం జాంధ్ర పేట బీవీ అండ్ బిఎన్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ అంతర్జాతీయయోగ దినోత్సవం సందర్భంగా దేవాంగపురి పంచాయతీ సెక్రెటరీ మందలపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు యోగ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ముఖ్య అతిథి టీడీపీ సీనియర్ నాయకుడు సిద్ది వెంకట బచ్చేశ్వరరావు పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్కరు తమ జీవితంలో యోగాని భాగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చీరాల మండల విద్యాధికారి పాలేపు సుధా రాణి, హెడ్మాస్టర్ తాళ్ల రమాదేవి, పృథ్వీ లలిత మోహన్, నాసిక శివాజీ, సజ్జా సూర్య బాలనందము, దున్న చిన్నరావు, శిక్షకులు బక్క అమీన్ రెడ్డి, పంచాయతీ, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో యోగాంధ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాలలో యోగాదినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు భారతి, అంగన్వాడీ టీచర్ షేక్ షహనాజ్ యోగాసనాలు చేయించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ యోగా ప్రజారోగ్యానికి సంజీవని అని ప్రతిఒక్కరు దినసరిచర్యల్లో యోగాకు ప్రాధాన్యత వచ్చి అసనానాలు వేయాలని అదేవిధంగా గ్రామాల్లో రహదారుల వెంబడి ఇంటిపరిసరాల్లో మొక్కలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర సాధనకు కృషిచేస్తున్నట్లు యోగా మానసిక ప్రశాంతతకు ఉపయోగపడుతుందని యోగాను అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, షహనాజ్, పియంసి ప్రతినిధులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అధికారులు, విద్యార్థులు యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హిందూ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో యోగా టీచర్ అనంతలక్ష్మి యోగాసానలను ప్రదర్శించారు. జీవితంలో యోగా ఆవశ్యకతను, విశిష్టతను గురించి తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు పి.రాహేలమ్మ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగ టీచర్ అనంతలక్ష్మి పర్యవేక్షణలో యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. యోగ అనేది శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో గానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఒత్తిడి తట్టుకోవడానికి, మానసిక ధైర్యానికి ఉపయోగపడుతుందని సైంటిఫిక్‌గా నిరూపింబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.